
మధుమోహిని
MB
PUBLICATIONS
మధుబాబు

# మధుమాలిని

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# మధుమాలిని

అభయ ముద్రాంకితురాలై, అర మూసిన కనులతో, చిద్విలాసంగా చూస్తూ నిలబడి వుంది కరిపురంలోని కాళికామూర్తి.

ఎర్రటి పట్టు వస్త్రాలతో, మరింత ఎర్రటి జపా కుసుమాలతో కనుల పండువగా ఆలంకరంచబడి వుంది ఆ దేవీ విగ్రహం. అనవరత కుంకుమ పూజతో రక్తవర్ణాన్ని నంతరించుకొని వున్నాయి పాద పద్మాలు.

"పాహిమాం పరమేశ్వరీ ! పాహిమాం లోకపావనీ !!" అని సూతిస్తూ అమ్మవారి ఆర్చన ముగించి సాష్టాంగ నమస్కారం చేశాడు ఆలయ పూజారి. అమ్మవారి పాదాల చెంత వున్న బంగారు పళ్ళెరంలో కర్పూర కళికలనుంచి భక్తి ప్రవత్తులతో పైకెత్తి పట్టుకున్నాడు.

ధగధగ మెరుస్తూ తన కాంతి పుంజాలతో గర్భగుడి నంతా ప్రకాశవంతం చేస్తోంది కాళికాదేవి మెడలో వున్న ఒక పచ్చల పతకం. ఆ కాంతి పుంజాలు సోకిన మరుక్షణం గప్పున వెలిగాయి హారతి పళ్ళెరంలోని కర్పూర కళికలు.

తరతరాలుగా ఆ తల్లిని ఆశ్రయించుకొని బ్రతుకు తున్నారు పూజారి వంశీయులు. ఊహ తెలిసిన వాటి నుంచి క్రమం తప్పకుండా జగన్మాత పూజల్లో పాలు పంచుకుంటూనే వున్నాడతను. అయినప్పటికీ హారతి పళ్ళెరం లోని కర్పూర కళికలు తమంతట తామే ఎలా వెలుగు తున్నాయో అతనికి తెలియదు.

తెలిసిందల్లా ఒక్కటే !

ఎప్పుడు కట్టబడిందో, ఎవరిచేత ప్రతిష్ఠింపబడిందో తెలియని ఆ కాళికామూర్తి మెడలోని పచ్చలహారం అమోఘమయిన శక్తితో నిండి వుంటుంది.

నిండుపున్నమి రోజున, అందరూ గాఢ నిద్దురలో మునిగి వున్న సమయాన ఆ పతకంలో నుంచి బయలు దేరుతుందొక అపూర్వమయిన కాంతి. అమ్మవారి ఆలయం చుట్టూ ఆరు క్రోసుల దరం ప్రయాణించి, వేగు చుక్క పొడిచే సమయానికి అదృశ్యమై పోతుంది.

ఆ కాంతి పుంజం ప్రసరించిన ప్రతి ప్రదేశం సస్యశ్యామలమై విలసిల్లుతుంది.

కరివీరపురపు కాళి లోకకళ్యాణ ప్రదాయిని ! ఆ తల్లి కరుణారస కటాక్ష వీక్షణాలు ప్రసరించిన ప్రదేశంలో ఈతి బాధలు వుండవని ఆ చుట్టు పట్ల వుండే ప్రజల ప్రగాఢ విశ్వాసం.

అసలు విషయం ఆలయ పూజారులకు మాత్రమే తెలుసు. అందుకే అనవరతమూ ఆలయాన్ని అంటిపెట్టుకునే వుంటారు వాళ్ళు. ఆ తల్లి మెడలోని పచ్చల పతకాన్ని అతి జాగ్రత్తగా పరిరక్షిస్తూ వుంటారు.

"ఎంతసేపు స్వామీ మీ కాలయాపన? అమ్మవారి దివ్యజ్యోతిని మేము కనుల కద్దుకునేది ఇంకెప్పుడు?" ఆలస్యం భరించలేని భక్తుడొకడు గర్భగుడి బయట నుంచి పెద్దగా అనటంతో వులిక్కిపడి తన తన్మయత్వం నుంచి బయటపడ్డాడు పూజారి.

తనలో తను నవ్వుకుంటూ, గర్భగుడి ద్వారానికి వ్రేలాడుతున్న పట్టు తెరను తొలగించి బయటికి వచ్చాడు.

భక్తి పారవశ్యంతో రెచ్చిపోయారు గుడి ముందు గుమికూడి వున్న ప్రజలు.

"జయహో జగజ్జననీ! జయహో సకల సౌభాగ్య ప్రదాయినీ!" అని ఆలయ ప్రాంగణం అదిరిపోయేటట్లు జయజయ ధ్వానాలు చేస్తూ ఒకరినొకరు తోసుకు సాగారు.

"అమ్మవారి హారతి మీకందరికి కనిపిస్తుంది...... ఆ తల్లి చల్లని చూపు మీ అందరి మీదా ప్రసరిస్తుంది. తొందరపడకండి నాయనలారా...... తొక్కిసలాడుకోకండి" అని వారిని మందలిస్తూ హారతి పళ్ళెరాన్ని పై కెత్తి పట్టుకొని ముందుకు అడుగు వేశాడు పూజారి.

అదే సమయంలో వున్నట్లుండి ఆలయం బయట చెలరేగిందొక కల్లోలం. నురుగులు కక్కుతూ, ఆయాసంతో వణికిపోతూ అక్కడికి పరిగెత్తుకు వచ్చారు యిద్దరు యువకులు.

"బందిపోటు దొంగలు! బందిపోటు దొంగలు మన గ్రామం మీదికి దండెత్తి వస్తున్నారు.... పారిపొండి. పారిపోయి మీ ప్రాణాలను కాపాడుకోండి" జీరపడిన గొంతుకలతో బిగ్గరగా అరిచారు వారిద్దరూ.

వారి మాటలు అక్కడి వారికి సరిగా అర్థం కాకముందే బలిష్టమయిన అశ్వాలను అధిరోహించి, బ్రహ్మ రాక్షసుల్లా ప్రత్యక్షం అయినారు బందిపోట్లు. ఆపాద మస్తకం నల్లని ముసుగులు ధరించారు. తళతళ మెరిసే ఖడ్గాలను పట్టుకొని ఆకాశం అదిరిపోయేటట్లు కేకలు పెడుతూ ఆలయం ముందున్న పౌరుల మీద కలబడ్డారు.

చట్రాతి మీద కొట్టిన చిల్లపెంకుల మాదిరి చెల్లాచెదురయిపోయారు పౌరులు. భయంతో వణికిపోతూ, గోలు గోలున విలపిస్త, ప్రాణాలు దక్కించుకోవటానికి పడరాని పాట్లు పడసాగారు.

క్షణం ముందటి వరకూ కాళికా నామాలతో ప్రతిధ్వనించిన ఆలయ ప్రాంగణం ఆరుపులతో, ఆర్తనాదాలతో దద్దరిల్లి పోసాగింది. అతి పవిత్రంగా భావించబడే ఆ ప్రదేశం నెత్తురు మడుగులతో మలినం కాసాగింది.

వేగంగా కొట్టుకుంటున్న గుండెల్ని చిక్కబట్టుకొని ఛెంగున గర్భగుడిలోకి పోయాడు ఆలయ పూజారి. తలుపులు మూసి, సజల నయనాలతో అమ్మవారి ముందు చేతులు జోడించాడు.

"అసమర్థులు పాలన చేస్తున్న రాజ్యం యిది. స్వార్థ పరులయిన రాజ్యాధికారుల అండ చూసుకొని విచ్చల విడిగా దోపిడీలు చేస్తున్నారు దుర్మార్గులు. నిన్ను నమ్ముకున్న అమాయక జీవులు నీ ఎదుటే సర్వనాశనం అవుతుంటే యింకా చూస్తూనే వున్నావా ? ఎంతకాలం ఊరుకుంటావు ? ప్రళయ కాల కరాళ భీకర స్వరూపంతో ఎప్పుడు అంతం చేస్తావు యీ అన్యాయల్ని?" గద్గద స్వరంతో అడుగుతూ వులిక్కిపడ్డాడు.

ఆలయ ప్రాంగణంలోనుంచి గర్భగుడి ముందుకు వస్తున్నాయి అడుగుల చప్పుళ్ళు. వున్నట్లుండి దడదడలాడాయి తలుపులు.

"తలుపులు తీయి పూజారీ...... మర్యాదగా తీయకపోతే పగులగొట్టి లోపలికి వస్తాం..... పూల చెండు మాదిరి నీ తలను ఎగరగొట్టేస్తాం" ఖంగుమంటూ వినవచ్చిందొక భీకర కంఠం.

దోపిడీలకు బయలు దేరి వచ్చిన దొంగలు సూటిగా గ్రామంలోకి పోకుండా సరాసరి ఆలయం మీదికే వచ్చి పడటంలోని కారణం అప్పుడు బోధపడింది ఆలయ పూజారికి.

అమ్మవారి మెడలోని పతకం కోసమే వచ్చారు వాళ్ళు! దాన్ని చేజిక్కించుకోనిదే అవతలకు పోరు!

మరోసారి దడదడలాడాయి తలుపులు. బరువైన భుజాలు తాకుతున్నట్లు కిరకిర శబ్దాలు చేశాయి.

ముఖంమీద ఆవిర్భవించిన స్వేద బిందువుల్ని అరిచేత్తో అద్దుకుంటూ వెర్రిగా చుట్టూ చూశాడతను.

అమ్మవారి వెనుక ఒక గోడకు వ్రేలాడుతున్నది పొడవాటి వంకీకత్తి . ఒక్క గంతులో పోయి దాన్ని వరలో నుంచి బయటికి లాగాడు. అదే సమయంలో ఫెళ్ళున విరిగి లోపలికి పడిపోయాయి తలుపులు.

నల్లని ముసుగులో నుంచి కౄరంగా చూస్తూ పూజారి ముందు ప్రత్యక్షం అయ్యారు పదిమంది బందిపోట్లు.

"కాళీ మాత పేరు మీద మిమ్మల్ని అర్థిస్తున్నాను. దైవ ద్రోహం చేసి సర్వ భ్రష్టులు కాకండి. దయచేసి నా మాట వినండి " వంకీకత్తిని క్రిందికి వంచి పట్టుకుంటూ అర్థించాడు.

వికృతంగా నవ్వాడు. ఒక బందిపోటు. వున్నట్లుండి చేతిని జాచి భుజాలమీద బలంగా గుద్దాడు.

బరువైన కొండరాయి తన భుజాల మీద పడినట్లు బాధపడుతూ పోయి ఒక గోడకు గుద్దుకున్నాడు పూజారి.

"పేరొందిన వీరులు కూడా మా పేరు విని దిక్కులు పట్టుకొని పారిపోయారు. పూజలు చేసుకొని బ్రతికే నువ్వెంత? నీ బ్రతుకెంత??" అంటూ రెండు అడుగులు ముందుకు వేసి విగ్రహం మెడలోని పతకం మీద చేయి వేశాడు బందిపోటు.

పూనకం వచ్చినట్లు అరిచాడు పూజారి. ఒక్క గంతులో పైకి లేచి అతని మీదికి లంఘించాడు.

అదిరిపడి వెనక్కి దూకాడు బందిపోటు. అప్పటికే ఆలస్యం జరిగిపోయింది. పూజారి చేతిలోని వంకీకత్తి విసురుకు అతని ముఖాన్ని మరుగు పరుస్తున్న ముసుగు క్రిందికి జారి పోయింది.

ప్రక్కకు వాలిన కత్తిని పళ్ళ బిగువుతో పైకి ఎత్తబోతూ, ఆవేశమంతా ఆవిరైపోగా, ఆశ్చర్యంతో శిలా విగ్రహంలా బిగుసుకు పోయాడు పూజారి.

కోపంతో చింత నిప్పులైనాయి బందిపోటు కనులు.

ఆ ఆలికిడికి ఆవరించుకున్న స్థబ్ధత మటుమాయం కాగా, చటుక్కున లేచి కూర్చున్నాడు పూజారి. శరీరంలో మంచి బయటికి వస్తున్న ప్రతి రక్తపు బొట్టు తన శక్తిని హరించి వేస్తున్నా, బాధతో నరాలు మెలి తిరిగిపోతూ వున్నా లెక్క చేయకుండా, అమ్మవారి పాణాల ముందున్న కుంకమను రెండు చేతులతోను తన గాయం మీద అద్దుకున్నాడు. బందిపోటల ఆగడాలకి చెదిరిపోయిన పట్టుతెరను భుజాల చుట్టూ కప్పుకున్నాడు.

# End of Preview.

# Rest of the book can be read @

[http://kinige.com/kbook.php?id=1983](http://kinige.com/kbook.php?id=1983)

* * *

**Read other books of Madhu Babu @**

[http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20](http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20)